# ‘ఉప్పల్’లో గులాబీ జెండా ఎగురవేద్దాం..

- అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- పార్టీలో కష్టపడేవారికి తప్పకుండా న్యాయం..
- సర్వసభ్య సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, అక్టోబర్ 1 : బీఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జరిగిన బీఆర్ఎస్ సర్వసభ్య సమావేశానికి ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్యతో కలిసి ఆయ న ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వం చేయని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షే మ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని అన్నారు. ఈ పథకాలపై వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తనపై నమ్మకంతో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించారని, నాయకులు, కార్యకర్తలు అందరూ ఐకమత్యంగా ఉండాలని, ఎలాంటి అపోహాలు లేకుండా పార్టీ నియమ నిబంధనలను పాటించి .. ఉప్పల్‌లో గులాబీ జెండాను ఎగుర వేయాలన్నారు. ఉప్పల్ నియోజకవర్గంకు జనాభా ప్రాతిపదికన అవసరమైన వంద పడకల ఆసుపత్రిని, మరో జూనియర్ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. డివిజన్ పరిధిలోని న్యూ నర్సింహానగర్, తిరుమలనగర్ ఎక్స్‌టెన్షన్ కాలనీలను రైల్వే జోన్, ఓపెన్ జోన్ల నుంచి రెసిడెన్షియల్ జోన్‌గా చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓకు కృషి చేసిన అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి పార్టీ శ్రేణులు, ఆయా కాలనీల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

చర్లపల్లి, ఆక్టోబర్ 1 : ఉప్పల్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చర్లపల్లి డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు.. బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని డివిజన్‌లలో బీఆర్ఎస్‌కు అదరణ రోజురోజుకు పెరుగుతుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. కాలనీల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఎకగ్రీవ తీర్మానాలు చేస్తూ మద్దతు పలుకుతున్నారని తెలిపారు.

## బండారి లక్ష్మారెడ్డికి పెరుగుతున్న మద్దతు..

కాప్రా, సెప్టెంబర్ 1: ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని నియోజకవర్గం పరిధిలోని వివిధ డివిజన్ల మహిళా అధ్యక్షురాళ్లు, ప్రధాన కార్యదర్శులు వేర్వేరుగా కలిసి తమ మద్దతు ప్రకటించారు. కాప్రా డివిజన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు గిరుకబాయి సురేఖతో పాటు ఇతర డివిజన్ల అధ్యక్షురాళ్లు ఆయనను కలిసి మద్దతు ప్రకటించారు. అలాగే.. కాప్రా డివిజన్ ప్రధాన కార్యదర్శి గిల్బర్ట్ సహా ఇతర డివిజన్ల ప్రధాన కార్యదర్శులు బండారిని కలిసి శాలువాతో సత్కరించారు. సైనిక్‌పురిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బండారి లక్ష్మారెడ్డినిని కలిసి ఉప్పల్ బీఆర్ఎస్‌వీ నాయకులు తమ మద్దతు ప్రకటించారు.

## మహంకాళి దేవాలయానికి బీఎల్ఆర్ ట్రస్టు విరాళం

రామంతాపూర్, అక్టోబర్ 1 : రామంతాపూర్ డివిజన్, శ్రీరామకాలనీలోని మహంకాళి అమ్మవారి దేవాలయానికి బీఎల్ఆర్ ట్రస్టు అధినేత బండారు లక్ష్మారెడ్డి లక్ష రూపాయల విరాళం ప్రకటించారు. ఈ మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గంధం నాగేశ్వర్‌రావు, శ్రీకాంత్‌గౌడ్ చేతుల మీదుగా ఆది వారం దేవాలయ ప్రతి నిధులకు ఆ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కేశవరెడ్డి, విష్ణు, చంద్రయ్య, దామోదర్, శ్రీనివాస్‌రెడ్డి, డి నర్సింహారెడ్డి, రామచంద్రాచారి, మందపాటి శ్రీనివాస్‌రెడ్డి, విజయలక్ష్మి, అప్పలరాజు, బీఆర్ఎస్‌నాయకులు సూరంశంకర్, మధు సూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం ..

చర్లపల్లి, ఆక్టోబర్ 1 : చర్లపల్లి డివిజన్ సోనియాగాంధీ నగర్ ఫేజ్–2కి చెందిన ఉపేందర్ కుమారుడు శివ అనారోగ్యంతో మృతి చెందడం తో ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, బీఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు పది వేల ఆర్థిక సహాయంను ప్రతినిధులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమానికి బీఆర్ఎసస, బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కనకయ్య, కార్యదర్శి శివకుమార్, నాయకులు బాలకృష్ణ, మహేశ్,కాలనీవాసులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డి

## అండగా ఉంటా... బలపరచండి : బండారి

ఉప్పల్, అక్టోబర్ 1 : సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారంలోని రహేజా అపార్ట్‌మెంట్స్ వాసులతో ఆదివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధితోపాటు, స్థానిక సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్‌తో కలిసి కృషి చేస్తామన్నారు. కార్పొరేటర్ ద్వారా సమస్యలను, ఇబ్బందులను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మీ తోడ్పాటు, సహకారం అందించాలని, మీలో ఒకడిగా గుర్తించి, తమకు అండగా ఉండాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతుగా ఉండాలన్నారు. రహేజా అపార్ట్‌మెంట్‌వాసులకు నిరంతరం అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం అపార్ట్‌మెంట్‌వాసులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, మాస శేఖర్, ఆయుబ్, జ్యోతిష్‌జయన్, గిరిజనాయుడు, శిరీష్, సోలంకి, వి.సతీష్, అనిల్‌సింగ్ పాల్గొన్నారు.

## శ్రమదానంతో పరిసరాలు శుభ్రం..

చర్లపల్లి, అక్టోబర్ 1 : కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఎఫ్‌సీలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎన్ఎఫ్‌సీ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటీవ్ డాక్టర్ కోమల్ కపూర్ పేర్కొన్నారు. ఆదివారం న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్(ఎన్ఎఫ్‌సీ)పరిశ్రమ ఆవరణ, అశోక్‌నగర్, నెహ్రూనగర్‌లలో ఐదు వందల కార్మికులు, ఉద్యోగులతో కలిసి శ్రమదానం నిర్వహించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్‌సీ సంస్థ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## రామంతాపూర్‌లో మిలాద్ ఉన్ నబీ..

రామంతాపూర్ ప్రధాన రహదారిలో ఉన్న రోషన్‌బాబా దర్గాలో మిలాద్ ఉన్ నబీ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ర్యాలీ ప్రారంభించి.. దర్గాలో ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఘనంగా మిలాద్ ఉన్ నబీ ఉత్సవం చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎండీ తౌఫిక్, ముస్తాక్, జక్రియ, నయీం, బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

*– రామంతాపూర్,అక్టోబర్ 1*

## ఉప్పల్‌లో స్వచ్ఛతా హీ సేవా..


పరిసరాలను శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఉప్పల్, అక్టోబర్ 1 : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిసరాల పరిశుభ్రతను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి హాజరై పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా భావించాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రత్యేకంగా సమయం కేటాయించాలని, అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ నారాయణరావు, ఉప్పల్ డీసీ శ్రీనివాస్, డాక్టర్ సౌందర్యలత, నేతలు వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్, పరమేశ్, రవి, చందు పాల్గొన్నారు.

- చిలుకానగర్ డివిజన్‌లో జీహెచ్ఎంసీ, సీఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్ఎఫ్‌సీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ రోహిత్‌లు.. పారా మిలటరీ జవాన్లతో కలిసి పలు కాలనీల్లో పరిసరాలను శుభ్రం చేశారు. జైశంకర్, మనోజ్‌కుమార్, ఇందిరా, చందన, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

కాప్రా, అక్టోబర్ 1: ప్రతి ఒక్కరూ తమ ఇండ్లను, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సూచించారు. ఆదివారం కాప్రా చెరువు వద్ద జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ అధికారులు, సిబ్బంది, స్థానికులతో కలిసి చేపట్టిన ‘స్వచ్ఛ భారత్’, ‘స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం’లో ఆయన పాల్గొన్నారు. కాప్రా చెరువు ఆవరణ, పరిసరాల్లో శ్రమదానం ద్వారా మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కాప్రాసర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుందరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు, పావనీమణిపాల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్ సోమ్‌నాథ్, బోదాసు రవి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

- కాప్రాడివిజన్ పరిధిలోని గాంధీనగర్, హైటెన్షన్ లైను రోడ్డు, ఇతర కాలనీల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.
- చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ మార్కెట్, చర్లపల్లి చెరువు పరిసరాల్లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా చెరువు వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

**రామంతాపూర్‌లో..**

రామంతాపూర్, అక్టోబర్ 1 : రామంతాపూర్‌లోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. హోమియో కళాశాలలో ప్రిన్సిపాల్ లింగరాజు, కార్పొరేటర్ కక్కిరేణి చేతన, ప్రొఫెసర్లు, వైద్యవిద్యార్థులు కళాశాలల ప్రాంగణంలో చెత్త ను తొలగించి.. పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలోహోమియో కళాశాల డాక్టర్లు పార్థసారథి. నాయకులు ఎల్లాచారి, వెంకటేశ్ పాల్గొన్నారు.

- స్వచ్ఛ హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామంతాపూర్ చిన్నచెరువులో సీడీటీఎస్, డాన్ భాస్కో విద్యార్థులు, బ్యూరో ఆఫ్ పోలీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు చెరువు మైదానంలో ఉన్న చెత్తను తొలగించారు. పోలీస్ ఐపీఎస్ క్రాంతికుమార్, ఐపీఎస్ గాడిదేసి , ఆర్ఎస్ జయకుమార్,ఉప్పల్ పోలీస్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే

చర్లపల్లి, ఆక్టోబర్ 1 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వయోవృద్ధుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఏఎస్‌రావునగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ భవనంలో జరిగిన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా వయో వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, నియోజకవర్గ పరిధిలో వయోవృద్ధుల కోసం కోట్లాది నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు చేపట్టామని తెలిపారు. అదే విధంగా అరుల్‌కాలనీలో నూతనంగా వయో వృద్ధుల సంక్షేమ భవన నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు చేపట్టనున్నామని అన్నారు. అనంతరం వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందజేసి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీమణిపాల్‌రెడ్డి, కిన్నెర వెల్ఫేర్ సొసైటీ సీఈఓ నాగచంద్రికదేవి, ఏఎస్‌రావునగర్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్.చారి పాల్గొన్నారు.